VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ సోమవారం 14 సెప్టెంబర్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 89

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD









## సభ జరగకుండా ఆ రెండు పార్టీలు నాటకం

హైదరాబాద్: శాసనసభ సమావేశాలు సాగుతున్న తీరును రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, ప్రజా సమస్యలను నిలదీస్తున్న భాజపా గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆ పార్టీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సభ నడవకుండా కాంగ్రెస్, భారాసలు కలిసి నాటకం ఆడాయని మండిపడ్డారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 'సభలో భాజపా బాధ్యతాయుతంగా అవినీతి, భూ అక్రమాలపై గళమెత్తుతుంటే.. మంత్రులు మైకులు కట్ చేయిస్తూ అసెంబ్లీని తప్పుదోవ పట్టిస్తున్నారు.

మొదటి మూడు రోజుల పాటు భారాస, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరినొకరు దూషించుకున్నట్లు నటిస్తూ.. ఉద్దేశపూర్వకంగా సభ సమయాన్ని వృథా చేశాయి.

# ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా ఉండాలి

### అప్పుడే రాజకీయంగా అవకాశాలు

### ఆర్యవైశ్యులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

### ఉప్పల్ భగాయత్‌లో ఆత్మగౌరవ భవనానికి శంకుస్థాపన

రాజకీయాల్లో మీ వాటా మీరు తీసుకోవాలంటే.. తగిన అవకాశాలు, ప్రాధాన్యం పొందాలంటే ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆదివారం ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో ప్రసంగించారు. ఆర్యవైశ్య సమాజం ఆర్భాటాలు, ప్రచారాలకు దూరంగా ఉండటంతో రావాల్సినంత గుర్తింపు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వంలో ఒక కార్పొరేషన్ పదవి ఇచ్చామని.. కొడంగల్‌లోని మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇచ్చామని గుర్తు చేశారు. "సమాజ సంక్షేమానికి మీరు అందిస్తున్న తోడ్పాటును గుర్తించి ప్రభుత్వం మీ వెన్నంటి ఉంటుంది. ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారంతో పాటు అవసరమైన అన్ని రకాల ఆర్థిక సహాయాన్ని అందిస్తాం. నేను మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తా.



హైదరాబాద్, సెప్టెంబర్ 13 : ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారు. చాలామంది పేదలు ఉన్నా పేదరికాన్ని కడుపులోనే దాచుకుని గౌరవంతో జీవించే స్వభావం మీది. గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి పూచీకత్తు లేకపోయినా పేదలకు ఆర్థిక సహాయం చేసే కమ్యూనిటీ" అని సీఎం కొనియాడారు. "ప్రపంచంలో వ్యవసాయం, వ్యాపారం అనే రెండు ప్రధాన వృత్తులు ఉన్నాయి. వ్యాపారంలో రాణించి ఆటుపోట్లను ఎదుర్కొన్న అనుభవం ఆర్యవైశ్యుల సొంతం. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణం, వివాహాలు, వాహనాల కొనుగోలు వంటి నిర్ణయాల్లో మీ సలహాలు తీసుకుంటారు. ముందుచూపు అనేది మీ రక్తం, డీఎన్‌లోనే ఉంది. ఈ ఆత్మ గౌరవ భవనం పేద ఆర్యవైశ్య కుటుంబాలకు సంపూర్ణంగా ఉపయోగపడాలి. ప్రపంచవ్యాప్తంగా

-మిగతా 2 లో..



### రూల్స్ ఫాలో అవ్వడం కాదు..

# సెట్ చెయ్యాలి

### భిన్నత్వమే బ్రిక్స్ దేశాల బలం

### సవాళ్లను సకాలంలో గుర్తించి, చర్యలు తీసుకోవడం ముఖ్యం

### బ్రిక్స్ నేతలతో ప్రధానిమోదీ

గ్లోబల్ సౌత్ దేశాలు ప్రపంచ సంక్షోభాల విషయంలో ముందు వరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే విషయంలో మాత్రం వెనుక వరుసలో ఉండిపోతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇకపై గ్లోబల్ సౌత్ నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదని.. నియమాలు రూపొందించేవిగా ఎదగాలని ఆకాక్షించారు. భిన్నత్వమే బ్రిక్స్ దేశాల బలమని అన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 : దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రపంచవ్యాప్తంగా నిరంతరం ఘర్షణలు పెరుగుతున్నాయి. ఆ ప్రభావం సామాన్యుల జీవితాలపై ప్రభావం పడుతోంది. సవాళ్లను సకాలంలో గుర్తించి, చర్యలు తీసుకోవడం ముఖ్యం. అంటువ్యాధుల ముందస్తు హెచ్చరిక వ్యవస్థపై బ్రిక్స్ దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. పరస్పర సహకారంతో ప్రపంచ దేశాలు మరింత అభివృద్ధి సాధించాలి. అయితే.. మన దేశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సమయంలో పర్యావరణానికి ఇబ్బంది కలిగించొద్దు.

-మిగతా 2 లో..

### దేశ భద్రత విషయంలో

# రాజీ పడేది లేదు

### 2029 నాటికి ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ఉమ్మడి పౌరస్మృతి

### కేంద్రహోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు

ఉమ్మడి పౌరస్మృతి అంశంపై కేంద్రహోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. 2029 నాటికి భాజపా నేతృత్వంలోని ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో యూసీసీని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముంబయిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మతంతో సంబంధం లేకుండా పౌరులందరికీ వివాహం, విడాకులు, వారసత్వం, దత్తత వంటి వ్యక్తిగత విషయాల్లో ఒకే రకమైన చట్టాన్ని వర్తింపజేసేందుకు ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతిని ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అమల్లోకి తీసుకొచ్చామని అమిత్‌షా చెప్పారు.



ముంబయి, సెప్టెంబర్ 13 : 2029 నాటికి 21 ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో అమల్లోకి తెస్తామని ధీమా వ్యక్తం చేశారు.దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదని ఈ సందర్భంగా అమిత్‌షా పేర్కొన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదం పట్ల ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశామన్నారు. 2014కు ముందు అవినీతి, వారసత్వ రాజకీయ యుగం రాజ్యమేలాయన్నారు. భాజపా దాన్ని పూర్తిగా

-మిగతా 2 లో..



### ఎప్పుడూ పదవుల కోసం

# ఆరాటపడలేదు

### కాంగ్రెస్‌ను వీడేది లేదు

### మచ్చ లేకుండా పనిచేశా

### ప్రస్తుతం అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయి

### మాజీ మంత్రి కొండా సురేఖ

వరంగల్, సెప్టెంబర్ 13 : కార్యకర్తలు పది రోజుల నుంచి ఎంతో బాధపడుతున్నారని మాజీ మంత్రి కొండా సురేఖ చెప్పారు. సుమంత్ బెయిల్ కోసం కార్యకర్తలను కలవడం ఆలస్యమైందని తెలిపారు. ఇప్పుడున్న నాయకులు పొద్దున ఒక పార్టీలో మధ్యాహ్నం ఒక పార్టీలో తిరుగుతున్నారని అన్నారు. తాను ఎప్పుడూ పదవుల కోసం ఆరాటపడలేదని తెలిపారు. తమ గురించి అనేక ఊహాజనిత వార్తలు వస్తున్నాయని.. తాము కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని మాజీ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి

-మిగతా 2 లో..



### మహాపూజకు వేళాయే.. 'పంచముఖ సంకటహర

# మహాగణపతి

ఖైరతాబాద్ మహా గణపతి పూర్తి రూపంతో భక్తులకు దర్శనం ఇస్తున్నాడు. సోమవారం నుంచి పూజలు ప్రారంభం కానున్నాయి. పూర్తిగా మట్టితో తయారు చేసిన ఈ విగ్రహం 70 అడుగుల ఎత్తులో 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా భక్తుల ముందుకువచ్చారు. ఆదివారం రాత్రి పనులు పూర్తి కావడంతో ఇలా దర్శనం ఇచ్చాడు.

### ఉత్తర తెలంగాణలో

# భారీ వర్షాలు

### నేడు, రేపు వర్ష సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిశాయి. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు 9 జిల్లాల్లో జోరు వానలు పడ్డాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో 19.1 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ జిల్లాలోని నెల్లికుదురు, నర్సింహులపేట, మహబూబాబాద్, పెద్దవంగర, దంతాలపల్లితోపాటు పలు

-మిగతా 2 లో..





### సైమా అవార్డ్స్ 2026

### ఉత్తమ నటుడు నాగచైతన్య... 'సంక్రాంతికి...' 6 అవార్డులు

వేగుచుక్క




## రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆ రెండింటిని పరస్పర విరుద్ధమైన లక్ష్యాలుగా చూడకూడదు. భారతీయ నాగరికత ఎప్పటినుంచో ప్రకృతిని తల్లిగా భావిస్తూ.. మానవాభివృద్ధికి, పర్యావరణానికి మధ్య సమతుల్యతను పాటిస్తోంది. ఇది భవిష్యత్తు తరాల పట్ల మన బాధ్యతను తెలియజేస్తోంది' అని మోదీ పేర్కొన్నారు. అన్ని దేశాలు కలిసి, బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్‌ను ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ ప్రతిపాదించారు. ప్రత్యేక స్టార్టప్ నిధులు ఉండడం వల్ల బ్రిక్స్ దేశాలలోని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తల మధ్య మరింత సహకారం పెరిగే అవకాశం ఉందన్నారు. సాంకేతికతను, సంక్లిష్ట ఖనిజాలను చూపి బెదిరింపులకు పాల్పడటాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి చర్యలు సమష్టి వృద్ధికి అడ్డంకులు సృష్టిస్తాయని పరోక్షంగా చైనాను ఉద్దేశిస్తూ పేర్కొన్నారు. అరుదైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం చెలాయిస్తున్న నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆ సమయంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అక్కడే ఉండడం గమనార్హం. కాగా ప్రపంచంలోని అరుదైన ఖనిజాలలో సుమారు 90శాతం చైనానే ప్రాసెస్ చేస్తుంది. ఈ ఖనిజాలు సోలార్ ప్యానెళ్ల నుంచి స్మార్ట్‌ఫోన్‌ల వరకు అన్నింటిలోనూ ఉపయోగిస్తారు. గతేడాది అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో.. ఈ అరుదైన ఖనిజాల ఎగుమతిపై నిబంధనలను చైనా కఠినతరం చేసింది. తర్వాత ఆ ఆంక్షలలో కొన్నింటిని సడలించింది.



## ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

గుర్తింపు పొందిన ఏకైక నాయకుడు మహాత్మాగాంధీ. ఆయన ఆర్యవైశ్యుల బిడ్డ కావడం దేశానికే గర్వకారణం. లాలాలజపతిరాయ్, సీతారాం కేసరి, పెండేకంటి వెంకటసుబ్బయ్య వంటి ప్రముఖ నాయకులు ఈ సామాజికవర్గం నుంచి వచ్చి కాంగ్రెస్ పార్టీ తరఫున విశేష సేవలు అందించారు. పొట్టి శ్రీరాములు త్యాగంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. నేను మొదటిసారి ఎమ్మెల్సీగా ఎన్నికై శాసనమండలిలో దూకుడుగా వ్యవహరిస్తున్నప్పుడు రోశయ్య దగ్గరికి పిలిచారు. నా రాజకీయ భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేశారు. ఆవేశంతో కాదు అనుభవంతో ముందుకెళ్తే రాజకీయాల్లో పైకి వస్తావని సుదీర్ఘ భవిష్యత్తు ఉందని ఆశీర్వదించారు. రోశయ్యకు సముచిత గౌరవాన్ని కల్పించాలన్న ఉద్దేశంతో హైదరాబాద్ నడిబొడ్డున విగ్రహం ఏర్పాటు చేస్తే కొంతమంది విమర్శలు చేశారు. 'నాలుగు దశాబ్దాల క్రితమే నేను బల్కంపేటకు వచ్చా.. మంచైనా, చెడైనా నాకు హైదరాబాదే' అని రోశయ్య ఒక సందర్భంగా చెప్పారు. ఆయన మాటలు గౌరవించి నగరంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.



## ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

మండలాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. వరంగల్ జిల్లాలోని రాయపర్తి, వర్ధన్నపేట, పర్వతగిరి, నెక్కొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు, రామన్నపేట, చౌటుప్పల్, చిట్యాల, వెలిగొండ, అడ్డగూడూరు, సూర్యాపేట జిల్లాలోని జాజిరెడ్డిగూడెం, నాగారం, మద్దిరాల, తిరుమలగిరి మండలాల్లో భారీగా కురిశాయి. వాగులు, వంకలు పొంగి పొర్లి.. చెరువులు నిండుకుండలా మారాయి. పలు మండలాల్లో పంటలు నీట మునిగాయి. రోడ్లు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్లా ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. సోమ, మంగళవారాల్లోనూ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు 'పసుపు' రంగు హెచ్చరికలు జారీ చేసింది.

# ఏఐ స్పీడుకు కళ్లెం వేయాల్సిన టైమొచ్చింది

### టెక్ దిగ్గజాలు




**న్యూఢిల్లీ :** కృత్రిమ మేధ శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న తీరు ఆందోళన కలిగిస్తోంది. రానున్న పదేళ్లలో 10 శాతానికి పైగా మనుషులు ఏఐ కారణంగా ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని ఆంత్రోపిక్‌కు చెందిన పరిశోధకుడు ఇవాన్ హుబింగర్ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. తాజాగా ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ సైతం కృత్రిమ మేధతో ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. ఈ సాంకేతిక వేగానికి ఇకనైనా కళ్లెం వేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐ సామర్థ్యాల పెంపును తగ్గించాలని కంపెనీలను కోరారు. ఓపెన్‌ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మన్ , ఎక్స్‌ఏఐ అధిపతి ఎలాన్‌మస్క్ సైతం డారియో అభిప్రాయానికి మద్దతు పలికారు. స్వయంగా తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకునే సూపర్‌ఇంటెలిజెన్స్ వ్యవస్థలను రూపొందిస్తుండడంతో.. తమను తాము మెరుగుపరుచుకునే సామర్థ్యం వ్యవస్థల్లో పెరుగుతోందని డారియో ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో కృత్రిమ మేధకు చెందిన ఏజెంట్లు బాహ్య వ్యవస్థలను యాక్సెస్ చేయడానికి ప్రయత్నిస్తున్న విషయాలను గుర్తు చేశారు. ఏఐని ఇలాగే వదిలేస్తే అది త్వరలోనే స్వయంప్రతిపత్తి గల వ్యవస్థలను సృష్టిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరో 6–12 నెలల్లో ఆ సమూహం మొత్తం ఇంటర్నెట్‌ను స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదే జరిగితే కొన్ని వందల బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. అయితే, తాను సాంకేతిక పురోగతిని పూర్తిగా నిలిపివేయాలని చెప్పట్లేదన్నారు. దానికి బదులుగా, కంపెనీలు తమ మోడళ్ల భద్రతను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రతా చర్యలను బలోపేతం చేయడానికి ఏఐ కంపెనీలకు మరింత సమయం అవసరమని డారియో పేర్కొన్నారు. కృత్రిమ మేధ వేగానికి బ్రేకులు వేయడానికి మూడు-దశల ప్రణాళికను వివరించారు. ఇరాన్‌కు మద్దతిస్తోన్న యెమెన్‌లోని హూతీలు క్షిపణులను అభివృద్ధి చేయడానికి తమ ఏఐ చాట్‌బాట్ క్లాడ్‌ను ఉపయోగిస్తున్నట్లు ఆంత్రోపిక్ ఇటీవల తమ నివేదికలో పేర్కొంది. ఈ నేపథ్యంలో డారియో తాజా హెచ్చరికలు చేయడం గమనార్హం.

డారియో సూచించిన పరిష్కారాలు..

ఏఐ వినియోగంలో భద్రతను ధ్రువీకరించడానికి.. కంపెనీలలో నిరంతరం పర్యవేక్షించే స్వతంత్ర భద్రతా నిపుణుల నియామకం.

భద్రతా ప్రమాణాలను నెలకొల్పడానికి, అనియంత్రిత అభివృద్ధిని నిరోధించడానికి అగ్రగామి ఏఐ సంస్థల మధ్య సమన్వయం.

శక్తిమంతమవుతున్న ఏఐ వ్యవస్థల వల్ల కలిగే ప్రమాదాలను గుర్తించి, ఎదుర్కోవడానికి ప్రపంచ దేశాల మధ్య సహకారం.

## ఎప్పుడూ పదవుల కోసం ఆరాటపడలేదు

(మొదటిపేజీ తరువాయి)



పునరుద్ధాటించారు. విలువలకు కట్టుబడి రాజకీయం చేశామని, రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలనే లక్ష్యంతో ఉన్నామని పేర్కొన్నారు. మాజీ ఓఎస్డీ సుమంత్ తండ్రి ఆత్మహత్యాయత్నం చేసుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా.. ఆయన్ను పరామర్శించేందుకు నియోజకవర్గ కేంద్రానికి వచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం తమ అనుచరులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ సుమంత్ బెయిల్ విషయమై హైదరాబాద్‌లో ఉండిపోవడంతో కార్యకర్తలను కలవడం ఆలస్యమైందన్నారు. పార్టీ తనకు మంత్రిగా అవకాశం ఇస్తే మచ్చలేకుండా పనిచేశానని చెప్పారు. నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి కోసం మంత్రి పదవికి రాజీనామా చేశానని.. అప్పుడు తాము బాధపడలేదని, నేడు పదవి పోయినందుకూ బాధ లేదని పేర్కొన్నారు. కానీ అకారణంగా తొలగించారనేది తన వేదన అన్నారు. తనను రాజీనామా చేసి పోటీ చేయాలంటున్న వాళ్లు కార్పొరేటర్‌గా గెలవడం గొప్పన్నారు. ప్రస్తుతం అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయని కొండా దంపతుల గురించి మాట్లాడే నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలంటూ సురేఖ హెచ్చరించారు. చాలారోజుల తర్వాత మైకు దొరికితే ఊగిపోతున్నారని.. ఆలోచించి మాట్లాడాలని హితవు పలికారు. రానున్న రోజుల్లో మురళికి ఓ పదవితో పాటు, మళ్లీ తనకు మంత్రి పదవి వస్తుందన్నారు. వచ్చేసారి కూడా వరంగల్ తూర్పు సీటు వందశాతం తనదేనని.. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే తప్ప మారదని చెప్పారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసి వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలోని 24 డివిజన్లు గెలిపించుకుంటామని సురేఖ ధీమా వ్యక్తం చేశారు. కొండా మురళి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నుంచి తమకు ఫోన్ వచ్చిన మాట నిజమేనన్నారు. పదవి ఉంటుంది.. పోతుంది.. ఎన్నడూ క్షమాపణ చెప్పలేదని పేర్కొన్నారు. బీసీల కోసం ముందుకొచ్చే నాయకుడు లేకుండా పోయారన్నారు. కృతజ్ఞత అనేది కొండా రక్తంలోనే ఉందని.. పార్టీలోనే కొనసాగుతామన్నారు. 'నాది.. సురేఖది ఒకటే మాట. నా బిడ్డది వేరే మాట. ఆమె వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు. నేను కబ్జాలు చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. కార్యకర్తల కోసం అవసరమైతే మరో పదెకరాలు అమ్ముతా' అని అన్నారు. రేవంత్‌రెడ్డికి తన గురించి అన్నీ తెలుసని మురళి వ్యాఖ్యానించారు.



## దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

మార్చివేసి, దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తోందని గుర్తుచేశారు. ఐదు బలహీన ఆర్థిక వ్యవస్థల జాబితా నుంచి దేశాన్ని ఐదు అగ్ర దేశాల జాబితాలోకి చేర్చామని చెప్పారు. ఈ సందర్భంగా ఈ ఏడాది తొలి త్రైమాసికంలో నమోదైన 7.8% జీడీపీ వృద్ధిని ప్రస్తావించారు. దేశ అంతర్గత భద్రతకు సవాళ్లు విసురుతూ వస్తున్న ఆర్టికల్ 370, నక్సలిజం, ఈశాన్య రాష్ట్రాల్లో అశాంతి వంటి సమస్యలను తమ ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొందని తెలిపారు. ప్రజాసేవలో ప్రధాని మోదీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా 'సేవా సంకల్ప్ అభియాన్'ను చేపట్టనున్నట్లు అమిత్ షా పేర్కొన్నారు.

# వడివడిగా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు పనులు

### డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియ వేగవంతం

### వారం రోజుల్లో ముగ్గురు నోడల్ అధికారుల నియామకం

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఆధ్వర్యంలో సమీక్ష

**న్యూఢిల్లీ:** రక్షణ, వాణిజ్యపరంగా అత్యంత వ్యూహాత్మకమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులను వేగంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టు పురోగతిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో శనివారం ఢిల్లీలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ భేటీలో పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రాజెక్టు అమలును పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు రక్షణ శాఖ, పౌరవిమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వం నుంచి ఒక్కో నోడల్ అధికారిని వచ్చే వారంలోగా నియమించాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే ప్రాజెక్టు డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తీర్మానించారు. ఉత్తర తెలంగాణలో పౌర విమానయాన మౌలిక వసతుల కల్పనతోపాటు ప్రాంతీయ వైమానిక అనుసంధాన మెరుగుదలకు ఈ ప్రాజెక్టు బాటలు వేస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ రక్షణపరంగా వ్యూహాత్మక ప్రాంతమైన ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ అభివృద్ధికి రక్షణ శాఖ సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా కీలక ముందడుగు పడిందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 17న రక్షణ, పౌర విమానయాన శాఖల అధికారులు ఆదిలాబాద్ విమానాశ్రయ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ కోసం 2.75 కిలోమీటర్ల పొడవైన రన్‌వే నిర్మాణం అవసరమని తేల్చారు. ప్రస్తుతం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధీనంలో 369.45 ఎకరాల భూమి అందుబాటులో ఉండటంతో ప్రాజెక్టు పూర్తిస్థాయి అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూసేకరణ చేయాలని అధికారులు నిర్ణయించారు.



వేగుచుక్క

# బహుజనులు ఐక్యతతో "రాజ్యాధికారం" సాధించాలి.





**అందుకు విద్యార్థులు, విద్యావంతులు చురుకైన పాత్ర పోషించాలి.**

**పులే--అంబేడ్కర్ ఆలోచన సమితి అధ్యక్షులు, ఆర్థికవేత్త ప్రొఫెసర్ ఎం.ఏ. మాలిక్, మాజీ డీఎస్పీ మదనం గంగాధర్ పిలుపు.**

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్**

బహుజన విద్యార్థుల్లో చైతన్యాన్ని పెంపొందించి, బహుజనుల ఐక్యత కోసం విద్యార్థులు, విద్యావంతులు చురుకైన పాత్ర పోషించాలని పులే--అంబేడ్కర్ ఆలోచన సమితి అధ్యక్షులు, ఆర్థికవేత్త ప్రొఫెసర్ ఎం.ఏ. మాలిక్, మాజీ డీఎస్పీ మదనం గంగాధర్ పిలుపునిచ్చారు. బహుజనులు సంఘటితం కావడానికి బహుజన చైతన్యమే ప్రధాన మార్గమని వారు పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన బహుజన విద్యార్థుల సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. బుద్ధుడు, మహాత్మా జ్యోతిరావు పులే, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్, కాన్షీరాం ఆశయాలకు అనుగుణంగా బహుజనులంతా ఐక్యమై సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల ఆధారంగా భారతీయ సమాజాన్ని నిర్మించడమే ముందున్న ప్రధాన లక్ష్యమని వారు అన్నారు.

బహుజనులను సంఘటితం చేయాలంటే ముందుగా వారిలో సామాజిక, రాజకీయ చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని మాలిక్, గంగాధర్ పేర్కొన్నారు. ఇందుకోసం బుద్ధుడు, పులే, అంబేడ్కర్, కాన్షీరాం బోధనలు, ఆలోచనలు, ఉద్యమాలు, పోరాటాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యార్థులు, విద్యావంతులపై ఉందన్నారు. విద్యార్థులు కేవలం విద్యకే పరిమితం కాకుండా సమాజంలో నెలకొన్న అసమానతలు, సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

**'క్యాస్ట్ హటావో'---కుల నిర్మూలన ఉద్యమం.**

భారతదేశంలో సుదీర్ఘకాలంగా వివక్ష, అణచివేత, ఆర్థిక దోపిడీకి గురైన వర్గాలకు సామాజిక న్యాయం కల్పించే ఉద్దేశంతో రాజ్యాంగం రిజర్వేషన్లను అందించిందని వారు వివరించారు. ఈ చారిత్రక, సామాజిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోకుండా రిజర్వేషన్లను కేవలం 'మెరిట్' అంశంతో ముడిపెట్టడం సరికాదన్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చేపట్టే 'రిజర్వేషన్ల హటావో' ఉద్యమానికి ప్రత్యామ్నాయంగా 'క్యాస్ట్ హటావో'---కుల నిర్మూలన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న బహుజన విద్యార్థి సంఘం నాయకులను వారు అభినందించారు.

**పుస్తక పఠనానికి పిలుపు .**

డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ రచించిన 'కుల నిర్మూలన, మహాత్మా జ్యోతిరావు పులే రచించిన 'గులాంగిరి', అలాగే కాన్షీరాం ఆలోచనలు, ఉద్యమాలకు సంబంధించిన పుస్తకాలను విద్యార్థులు, విద్యావంతులు విస్తృతంగా చదవాలని వారు సూచించారు. ఆ పుస్తకాల్లోని భావాలను అర్థం చేసుకుని వాటి సారాంశాన్ని బహుజనుల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా సమానత్వం, సామాజిక న్యాయం, ఐక్యత ఆధారంగా సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**రిజర్వేషన్లపై కుట్రలు తిప్పికొట్టాలి.**

రిజర్వేషన్ల వల్ల మెరిట్ దెబ్బతింటుందని విమర్శించేవారు, ఆర్థికంగా బలహీన వర్గాలకు ఈడబ్ల్యుఎస్ 10 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు ఎందుకు మౌనం వహించారో ఆత్మపరిశీలన చేసుకోవాలని వారు ప్రశ్నించారు. బహుజనులంతా ఐక్యమై భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా దేశ పాలనలో భాగస్వాములైనప్పుడు సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలకు మరింత సమర్థవంతమైన పరిష్కారాలు లభించే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.





# సైమా అవార్డ్స్ - 2026

**ఉత్తమ నటుడు నాగచైతన్య... 'సంక్రాంతికి...' 6 అవార్డులు**

'తండేల్' చిత్రంతో విజయాన్ని అందుకున్న కథానాయకుడు నాగచైతన్య.. ఇప్పుడీ సినిమాలోని నటనకు గానూ ఉత్తమ నటుడిగా సైమా పురస్కారాన్ని అందుకున్నారు. ఎంటర్‌టైనింగ్ ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా 'సంక్రాంతికి వస్తున్నాం' ఎంపికవ్వగా.. ఇదే చిత్రానికి గానూ ఐశ్వర్య రాజేశ్ ఉత్తమ నటి (క్రిటిక్స్)గా సైమా అవార్డును గెలుచుకున్నారు. సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా అవార్డ్స్ – 2026) వేడుక బెంగళూరులోని కోరమంగళ ఇండోర్ స్టేడియం వేదికగా అట్టహాసంగా జరిగాయి. తారల తళుకు బెళుకుల మధ్య రెండు రోజుల పాటు సాగనున్న ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజు తెలుగు, కన్నడ సినిమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈసారి సైమాలో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఏకంగా ఆరు పురస్కారాల్ని సొంతం చేసుకుని సత్తా చాటింది. ఎంటర్‌టైనింగ్ ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచిన ఈ చిత్రంతో బెస్ట్ ఎంటర్‌టైనర్‌గా వెంకటేశ్, ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి, ఉత్తమ నేపథ్య గాయకుడిగా రమణ గోగుల, ఉత్తమ హాస్య నటుడిగా రేవంత్ (బుల్లిరాజు) పురస్కారాలు అందుకున్నారు. 'మిరాయ్' ఉత్తమ చిత్రంగా నిలవడమే గాక దీనికి గానూ ఉత్తమ నటుడిగా (క్రిటిక్స్) తేజ సజ్జా, ఉత్తమ ప్రతినాయకుడిగా మంచు మనోజ్, ఉత్తమ ఛాయాగ్రాహకుడిగా కార్తిక్ ఘట్టమనేని సైమా అవార్డులు గెలుచుకున్నారు. 'తండేల్' సినిమాతో చందూ మొండేటి ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్)గా.. 'డాకు మహారాజ్'తో శ్రద్ధా శ్రీనాథ్ ఉత్తమ సహాయ నటిగా, 'కింగ్డమ్'తో సత్యదేవ్ ఉత్తమ సహాయ నటుడిగా అవార్డులు సాధించారు. ఇక కథానాయకుడు నాని నిర్మాణం నుంచి వచ్చిన 'కోర్ట్' సైమాలో నాలుగు పురస్కారాలతో సత్తా చాటింది. ఈ చిత్రానికి గానూ హర్ష్ రోషన్ ఉత్తమ పరిచయ నటుడు, శ్రీదేవి ఉత్తమ పరిచయ నటి, పూర్ణాచారి ఉత్తమ గేయ రచయిత, సమీరా భరద్వాజ్ ఉత్తమ నేపథ్య గాయనిగా అవార్డులు అందుకున్నారు. అలాగే 'మోగ్లీ'తో తెలుగులోకి అరంగేట్రం చేసిన సాక్షి మడోల్కర్ ఉత్తమ పరిచయ నటిగా సైమాని సొంతం చేసుకుంది. ఇక కన్నడ చిత్రసీమ నుంచి 'కాంతార: ఛాప్టర్ 1'కి గానూ రిషబ్ శెట్టి ఉత్తమ నటుడిగా ఎంపికవ్వగా.. 'సు ఫ్రమ్ సో' సినిమాతో జేపీ తుమినాడ్ ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడుగా అవార్డులు అందుకున్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.





**మంచాల ట్రస్ట్ వ్యవస్థాపకులు, స్వచ్ఛంద సేవకుడు మంచాల జ్ఞానేందర్.**

**మంచాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంచాల ట్రస్ట్ వ్యవస్థాపకులు, స్వచ్ఛంద సేవకుడు మంచాల జ్ఞానేందర్ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మట్టి గణపతులను పూజించేలా ప్రోత్సహిస్తూ మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నగరంలోని వినాయక్ నగర్ లో ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మంచాల జ్ఞానేందర్ 500 మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంచాల జ్ఞానేందర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వినాయక చవితి సందర్భంగా రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగించడం వల్ల పండుగ అనంతరం వాటిని నిమజ్జనం చేయడంతో చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు కలుషితమవుతున్నాయని తెలిపారు. దీంతో నీటి నాణ్యత దెబ్బతినడంతో పాటు జలచరాలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. రసాయన గణపతుల నిమజ్జనం కారణంగా నీటిలోని జీవరాశులపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా, పర్యావరణ సమతుల్యతకు భంగం కలుగుతోందని ఆయన అన్నారు. అంతేకాకుండా నీటి వనరులు కలుషితం కావడం వల్ల భూగర్భ జలాలపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో పర్యావరణానికి హాని కలగకుండా సంప్రదాయబద్ధంగా మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను పూజించాలని ప్రజలకు ఆయన సూచించారు. మట్టి గణపతులను పూజించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించిన వారవుతారని జ్ఞానేందర్ అన్నారు. భక్తి, సంప్రదాయంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి గణపతులను పూజించి భగవంతుని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ప్రతి కుటుంబం మట్టి గణపతిని పూజించడంతో పాటు ఇతరులకు కూడా పర్యావరణహిత వినాయక చవితి నిర్వహణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు వేలేటి పశుపతి శర్మ, ట్రస్టు సభ్యులు మంచాల శ్రీలక్ష్మి, పద్మా ప్రసాద్, మంచాలరజిత, ప్రణీత్, మంచాల హరిణి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం...

**శ్రీ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ...**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ధన్ పాల్ లక్ష్మీబాయి, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు సభ్యులు ప్రణయ్ కుమార్ తెలిపారు. నగరంలోని ఆర్పీ రోడ్డులో గల కిసాన్ ఫ్యాషన్ మాల్ వద్ద ఉచితంగా మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ... హిందూ సంప్రదాయంలో వినాయకుడికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. విఘ్నాలను తొలగించే భగవంతుడు వినాయకుడు అని తెలిపారు. తమ ట్రస్టు ద్వారా ప్రతి సంవత్సరం మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నగరంలోని అన్ని మండపాలకు చెందా రూపంలో సహకారం చేశామని చెప్పారు. పురాణాల ప్రకారం మట్టి వినాయకులను పూజించాలన్నారు. అలాగే స్వాతంత్రోద్యమంలో ఐక్యత కోసం బాలగంగాధర్ తిలక్ వినాయకుల ఉత్సవాలను ప్రారంభించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, జ్యోతి మురళి, నాయకులు మరవార్ కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# సర్దార్ పటేల్ దృఢ సంకల్పం, అమరవీరుల త్యాగఫలమే హైదరాబాద్ విముక్తి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు



**ఆపరేషన్ పోలో అమరవీరులకు ఘన నివాళి, మాజీ సైనికులకు సన్మానం**

**సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి - పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ విమోచన చరిత్రను చేర్చాలని డిమాండ్**

భారతదేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన ఆపరేషన్ పోలో అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆత్మబలిదానాల వల్లే నేడు మనం భారత యూనియన్‌లో అంతర్భాగమై గర్వంగా జీవిస్తున్నామని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఆపరేషన్ పోలో ప్రారంభ దినోత్సవం (సెప్టెంబర్ 13) సందర్భంగా ఆదివారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న చారిత్రక యుద్ధ ట్యాంక్ వద్ద తెలంగాణ రాష్ట్ర విమోచన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులర్పించి, మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ, ట్యాంక్‌బండ్‌పై కొలువై ఉన్న యుద్ధ ట్యాంక్ తెలంగాణ ప్రజలకు ఒక నిరంతర స్ఫూర్తి కేంద్రమని కొనియాడారు. "ఒకవేళ ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ దృఢ నిర్ణయం, కే.ఎం. మున్షీ గారి చొరవ, ఆపరేషన్ పోలో సైనిక చర్య లేకపోయి ఉంటే నేడు మనం చూస్తున్న హైదరాబాద్ పరిస్థితి ఎలా ఉండేదో ఊహించడానికే భయమేస్తుంది. దేశ సమగ్రతకు అడ్డంకిగా మారిన విద్రోహ శక్తులను అంతమొందించేందుకు 1948 సెప్టెంబర్ 13న పటేల్ గారు ఆపరేషన్ పోలోకు శ్రీకారం చుట్టారు. నాలుగు రోజుల పాటు సాగిన ఈ పోరాటంలో ఎంతోమంది సైనికులు ప్రాణాలర్పించి, సెప్టెంబర్ 17 నాటికి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కల్పించారని ఆయన గుర్తుచేశారు. సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ ప్రజలందరికీ అత్యంత పవిత్రమైన విమోచన దినోత్సవమని, ఈ రోజును ప్రభుత్వపరంగా అధికారికంగా నిర్వహించాలని బీజేపీ దశాబ్దాలుగా ఉద్యమిస్తోందని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి, మజ్లిస్ (వీ×వీ) పార్టీకి భయపడి వెనకడుగు వేసిందని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గాంధీ భవన్‌లో పార్టీ కార్యక్రమంగా జరుపుకుంటోందే తప్ప, ప్రభుత్వపరంగా పూర్తిస్థాయిలో నిర్వహించకుండా 'ప్రజాపాలన' పేరిట అసలు చరిత్రను మరుగున పరుస్తోందని విమర్శించారు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం అమరవీరుల త్యాగాలను విస్మరించడం క్షమించరాని

నేరమని ఆయన మండిపడ్డారు. భవిష్యత్ తరాలకు తెలంగాణ స్వాతంత్ర్య పోరాట చరిత్ర, వందేమాతరం

విలువలు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, పాఠశాల పాఠ్యపుస్తకాల్లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన పోరాట చరిత్రను సమగ్రంగా పొందుపరచాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. సైనికుల త్యాగాలను స్మరిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర విమోచన ఉత్సవ కమిటీను ఆయన ప్రత్యేకంగా అభినందించారుభారీ వర్షానికి మత్తడి పోస్తున్న మహబూబాబాద్ జిల్లా బయ్యారం పెద్ద చెరువుమహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం భీముని పాదం జలపాతం జల ధార

వేగుచుక్క




# 'ఆదర్శ కుటుంబం'

విక్టరీ వెంకటేష్, దర్శకుడు త్రివి క్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకె క్కుతున్న 'ఆదర్శ కుటుం బం'పై ప్రేక్ష కుల్లో భారీ అంచనా లు నెలకొ న్నాయి. వెంకటేష్‌కు ఉన్న కుటుంబ ప్రేక్షకుల ఇమేజ్‌కు త్రివి క్రమ్ శైలి కథనం, వినోదం, భావో ద్వేగాలు తో డవుతుండ టంతో ఈ సినిమాపై మొదటి నుంచీ ఆసక్తి ఏర్పడింది. శ్రీనిధి శెట్టికథానా యికగా నటిస్తుం డటంతో సిని మాపై అంచనాలు మరింత పెరిగా యి. ఈ సాయం త్రం 4.06 గంటలకు టీజర్ 'ఆదర్శ కుటుం బం' టీజర్ విడు దలకు చిత్ర బృందం కొత్త సమ యాన్ని ప్రక టించింది. తొలుత అనుకున్న సమయానికి టీజర్ విడుదల కాక పోవడంతో అభిమా నుల్లో కొంత ఉత్కంఠ నెలకొంది. తాజా గా ఈ సాయం త్రం 4 గంటల 6 నిమి షాలకు టీజ ర్‌ను విడుదల చేయను న్నట్లు మేకర్స్ వెల్లడిం చారు.



# 'రామ్--సంయుక్త' జోడీ.. కొత్త ప్రయోగానికి శ్రీకారం

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కథానాయకుడిగా నటిస్తూ, తొలిసారి దర్శకత్వ బాధ్యతలు చేపడుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రంలో కథానాయికగా సంయుక్త ఎంపికైంది. సంయుక్త పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. రామ్, సంయుక్త జంటగా నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ కొత్త కలయికపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.పుట్టినరోజున అధికారిక ప్రకటన సంయుక్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆమెను తమ చిత్రంలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు చిత్రబృందం ప్రత్యేక ప్రచార చిత్రాన్ని విడుదల చేసింది. ఇప్పటివరకు రామ్ కనిపించిన పాత్రలకు భిన్నంగా ఈ సినిమాలో ఆయన సరికొత్త అవతారంలో కనిపించనున్నట్లు సమాచారం.మానసిక సంఘర్షణలతో సాగే కథఈ చిత్రాన్ని మానసిక సంఘర్షణలతో కూడిన యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు. నేరం, రహస్యం, మానసిక ఉద్వేగాల నేపథ్యంలో కథ సాగనున్నట్లు తెలుస్తోంది. కథలోని ఉత్కంఠభరిత అంశాలతో పాటు భారీ పోరాట సన్నివేశాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సమాచారం. భారీ వ్యయంతో నిర్మాణంరామ్ సోదరుడు కృష్ణ పోతినేని భారీ వ్యయంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. నటుడిగా ఇప్పటికే తనదైన గుర్తింపు తెచ్చుకున్న రామ్.. దర్శకుడిగా తొలిసారి బాధ్యతలు చేపడుతున్న ఈ చిత్రం ఆయన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలుస్తుందని చిత్రవర్గాలు చెబుతున్నాయి.



# రమ్యకృష్ణకు వెండి పళ్లెంలో వీడ్కోలు..

**ప్రముఖ దర్శకుడు కృష్ణారెడ్డి తన సినీ ప్రయాణంలోని పలు భావోద్వేగ సంఘటనలను ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నారు. నటి రమ్యకృష్ణతో తనకున్న అనుబంధం, దివంగత నటి సౌం దర్య అకాల మరణం తనపై చూపిన ప్రభావం గురించి ఆయన మాట్లా డారు. కళాకారుల పట్ల గౌరవం, మానవీయ విలువలకు తాను ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు.**



# పాత్రలే ముఖ్యం..

కథానాయికగా **వరుస అవకాశాలు** దక్కించుకో**వడం కంటే తనకు ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో నటించడమే ముఖ్యమని** అంటోంది **అందాల భామ ఆషికా రంగనాథ్.** గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా నటిగా తన ప్రతిభను చూపించే విభిన్న పాత్రల్లో కనిపించాలనేదే తన కోరిక అని ఆమె చెప్పింది. తాజాగా ఆషికా చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

కన్నడ నుంచి టాలీవుడ్‌కు..

ఆషికా రంగనాథ్ కన్నడ చిత్రాలతో కథానాయికగా గుర్తింపు తెచ్చుకుంది. 2016లో 'క్రేజీ బాయ్' సినిమాతో వెండితెరకు పరిచయమైంది. ఈ చిత్రంలోని నటనకు ఉత్తమ తొలి నటిగా సైమా అవార్డుకు నామినేషన్ దక్కింది. ఆ తర్వాత 'రాంబో 2', 'రేమో', 'మధగజ' వంటి కన్నడ చిత్రాల్లో నటించింది. 'మధగజ' సినిమాతో సైమా ఉత్తమ నటి అవార్డును సైతం అందుకుంది. తెలుగు ప్రేక్షకులకు దగ్గరగా..

2023లో నందమూరి కల్యాణ్‌రామ్ సరసన అమిగోస్' సినిమాతో తెలుగు తెరకు **పరిచయమైంది. అనంతరం నాగార్జునతో కలిసి 'నా సామిరంగ'లో నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువైంది. ప్రస్తుతం చిరంజీవి కథానాయకుడిగా తెరకెక్కుతున్న** 'విశ్వంభర'లోనూ ఆమె నటిస్తోంది. తెలుగు, తమిళ చిత్రాలతో పాటు కన్నడలోనూ వరుస అవకాశాలు అందుకుంటోంది.

స్టార్ హీరోల సినిమాల కంటే..

తాజాగా తన కెరీర్ గురించి ఆషికా మాట్లాడుతూ.. సినిమాల సంఖ్య కంటే పాత్రలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తానని తెలిపింది. కథానాయికగా అవకాశాలు రావడం ఒక ఎత్తైతే.. తాను నటించే ప్రతి సినిమాలోనూ కొత్తగా కనిపించాలనేదే తన కోరిక అని చెప్పింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించడం కంటే తన పాత్రకు ప్రాధాన్యం ఉండటం ముఖ్యమని స్పష్టం చేసింది. సినిమాలతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ చురుగ్గా ఉండే ఆషికా.. తన ఫొటోలు, వీడియోలను అభిమానులతో పంచుకుంటూ అలరిస్తోంది.




# 'మండాడి'కి పెరుగుతున్న ఆదరణ

కోలీవుడ్‌లో ప్రస్తుతం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాల్లో 'మండాడి' ఒకటిగా నిలుస్తోంది. సూరి, సుహాస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ట్రైలర్‌తోనే ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా అద్భుతమైన విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచాయి. విడుదల తర్వాత కూడా ఈ క్రేజ్ కొనసాగుతున్నట్లు బాక్సాఫీస్ బుకింగ్స్ గణాంకాలు సూచిస్తున్నాయి. 'మండాడి'కి తొలి రోజు తమిళనాడులో మంచి ప్రారంభం లభించినట్లు సమాచారం. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ వేదికలో మొదటి రోజున సుమారు 1.20 లక్షల టికెట్లు అమ్ముడైనట్లు తెలుస్తోంది. అయితే తెలుగు వెర్షన్‌కు తొలి రోజు పెద్దగా స్పందన రాలేదు. దీంతో ప్రారంభంలో సినిమా తమిళనాడు మార్కెట్‌పైనే ఎక్కువగా ఆధారపడాల్సి వచ్చింది. అయితే రెండో రోజుకు పరిస్థితి మారిపోయింది. ప్రేక్షకుల స్పందన, మౌత్‌టాక్ కారణంగా బుకింగ్స్ ఒక్కసారిగా పుంజుకున్నాయి.